# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 16 నవంబర్ 2023 8 పేజీలు


కొండగట్టు అంజన్నను దర్శించుకున్న

## స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్

సూర్య మల్యాల



2 లో..

ఎన్నికలు వస్తున్నాయంటే కాంగ్రెస్, బిజెపి వాళ్ళు

## గంగిరెద్దుల వాళ్ళు వచ్చినట్లు వస్తున్నారు

### – ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

### – సభ కు భారీగా తరలివచ్చిన ప్రజలు

**సూర్య - కథలాపూర్**

అసెంబ్లీ ఎన్నికల్లో గంగిరెద్దుల వాళ్ళలా కాంగ్రెస్, బిజేపి నాయకులు ఓట్లు అడగడానికి వస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహరావుకు మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు 60 సంవత్సరాల్లో ఏమి చెయ్యని కాంగ్రెస్ వాళ్లు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని వస్తున్నారని వారి మాటలు విని వారికి ఒట్లేస్తే మనల్ని బంగాళాఖాతంలో ముంచుతారని అన్నారు. ఢిల్లీ నుండి రాహూల్ గాంధీ,






నరేంద్ర మోడీ, అమీత్ షా వచ్చి కల్లిబొల్లి మాటలు చెప్పి మనల్ని నట్టేట ముంచుతారని అన్నారు. 2014 లో ఎలా ఉన్నా తెలంగాణ ఇపుడు ఎలా చేసుకున్నామని మూడో సారి గెలిస్తే అద్భుతమైన ప్రగతినీ సాదించుకోవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 తర్వాత 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నని బియ్యం, రుణ మాఫీ కానీ వారికి రుణమాఫీ, కలిగోట సూరమ్మ

(మిగతా 2లో)

## "సూర్య" కథనానికి స్పందన

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## జిల్లా సహకార సంఘం అధికారి

**సూర్య, రాయికల్**

వరి ధాన్యం కోత కోసి,కేంద్రాలలో ఆరబోసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ,కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం,ఆకాశం మేఘావృతం కావడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ నెల 15 బుధవారం రోజున "సూర్య"దినపత్రికలో "వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక అన్నదాతల ఆక్రందన"వరి ధాన్యం కోత కోసి నెల రోజులు గడుస్తున్న, ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు,పట్టించుకోని అధికారులు" అనే శీర్షికన వార్త ప్రచురితమయింది.కాగా ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా సహకార సంఘం అధికారి సత్యనారాయణ పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి అల్లిపూర్ సంఘ పరిధిలోని అల్లిపూర్, శ్రీరామ్ నగర్,సింగారావుపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా సహకార అధికారి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సహకార సంఘం అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ ఉపేందర్ రావు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.




## హుజురాబాద్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### - 20 ఏళ్లలో ఈటల చేసింది శూన్యం

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

హుజురాబాద్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనని, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లోని గంద్రపల్లి, నాగంపేట్, రాచపల్లి, మల్లన్న పల్లి, శాయంపేట్, బికిగిరిషరీఫ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు జీతం సరైన టైం కి ఇవ్వడం చేతగాని ప్రభుత్వం మనది ఇలాంటి ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి 20 సంవత్సరాల నుండి గెలుస్తూ ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా ఈటల రాజేందర్ కొనసాగినప్పటికీ హుజురాబాద్ కు చేసిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఈటల రాజేందర్ హుజురాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని గజ్వేల్ కి వెళ్లి అక్కడ బిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి ఇక్కడ బిడ్డనని అంటున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో

(మిగతా 2లో)





ముగిసిన నామినేషన్ల

## ఉపసంహరణ గడువు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. దఖాలు అయిన నామినేషన్ లు ఉపసంహరణకు బుధవారం చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు తమకు రెబల్స్ గా పోటీ చేసే వారిని, ఇండిపెండెంట్ అభ్యర్థులను బుజ్జగించి నామినేషన్ ఉపసంహరణ చేసుకునేలా ప్రయత్నాలు తీవ్రతరం చేశారు. దీంతో ఎన్నికల్లో తమ ప్రత్యర్థులు ఎవరో తెలిసిపోయింది. ఈ నేపథ్యంలో గురు వారం నుండి ఎన్నికల ప్రచారం ఊపందు కొనుంది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుండి 30 మంది నామినేషన్లు దాఖలు చేయగా 5 నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.



బుధవారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్ల ను ఉపసంహరణ చేసుకోగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 17 మంది పోటీ పడనున్నారు. మంథని నియోజక వర్గం నుండి 28 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో నలుగురి నామినేషన్లు తిరస్కరించబడగా, బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మంథని నియోజకవర్గం నుండి 21 మంది బరిలో ఉండబోతున్నారు. రామగుండం నియోజకవర్గం నుండి 31 మంది నామినేషన్ దాఖలు చేయగా 5 నామినేషన్లు తిరస్కరించబడగా బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమన్న నామినేషన్లను

(మిగతా 2లో)

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం రోజున గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనకు మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీ ఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ఎన్ని కలలో చేసిన వాగ్దానాలను విస్మరించారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీ ఆర్ఎస్ చేసింది శూన్యమని అన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పక్షాన నిలబడి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుండ్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు చాడ తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కొమ్మెర సుధాకర్ రెడ్డి, చాడ నరసింహారెడ్డి, వేల్పుల దమ్మయ్య, చక్కని కాళిదాసు, తాళ్లపల్లి వీరేశం, ములకల బాలయ్య,కాల్వ దమ్మయ్య, ఎర్ర అజయ్, లతోపాటు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సమతా రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం, గ్రామ అధ్యక్షులు బొల్లి



శంకరయ్య, సీనియర్ నాయకులు చాడ సతీష్ రెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, కాల్వ పెద్ద కొమురయ్య చింతల పద్మ పరుశురాం, ఎర్ర రాజయ్య, హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి, బొల్లి రవి, భీమ్ రెడ్డి వీరారెడ్డి, చాడలింగారెడ్డి, వంగల ముత్యంరెడ్డి, వంగల చంద్రశేఖర్ రెడ్డి, వంగల నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షు రాలు పీచు స్వప్న, యువజన నాయకులు ఎలాల సంతోష్, బండి సౌజన్య, సుంకర పెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గును కుల కొండాపూర్ గ్రామానికి చెందిన 40 మంది ముదిరాజ్ యువకులు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడేల్లి ఆంజనేయులు, డైరెక్టర్ సుధగోని మల్లేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు న్యాలపట్ల శంకర్, యువకులు పాల్గొన్నారు.

## చొప్పదండి అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి అసెంబ్లీ ఎన్నికల బరిలో 14 మంది నిలిచారు.బుధవారం నామినేషన్ ల ఉపసంహారణ కు చివరి రోజు కావడంతో 3 గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్ లు విత్డ్రా చేసుకున్నారు.దింతో ఎన్నికల బరిలో 14మంది పోటీ పడుతున్నారు. ప్రధాన పార్టీలైన బిఆరెస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం, బిజెపి అభ్యర్థి బోడిగే శోభ, బిఎస్పీ అభ్యర్థి కొంకటి శేఖర్ లతో పాటు పలు రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలిచారు.

## సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

**సూర్య, చొప్పదండి**



మండలం కేంద్రంలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో( టి ఎస్ ఎస్ టి ఎఫ్) "మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర" అనే అంశంపై మండల స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి మండల విద్యాధికారి వేణు కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంత ˊరం మాట్లాడుతూ శీగ్ర పారిశ్రామికీకరణ వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, అందువల్లే సునామి, భూకంపాలు, అతివృష్టి, అనావృష్టి, ఆమ్ల వర్షాల రూపంలో మానవజాతి తీవ్ర ప్రకృతి ప్రకోపాలు చవిచూస్తుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకుని, పర్యావరణాన్ని సంరక్షించు కోవాల్సిన బాధ్యత విద్యార్థి దశ నుండి అలవర్చుకొని, సమతౌల్య పర్యావరనానికి కృషి చేయాలన్నారు.ఈ పోటీలలో ఎం.శ్రీహిత, కేజీబీవీ, శ్రీరుతిక్ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం బాధ్యులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, ముద్దసాని శ్రీనివాస్, పుష్పలత సావిత్రి దేవి, ఆస్మా ఫర్వీన్, మాధవి, పిడి కృష్ణ,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీకాంత్, శ్రీనివాస్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ చంద్రశేఖర్, గోపి విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ బరిలో 23 మంది అభ్యర్థులు

**- ముగ్గురు అభ్యర్థులు ఉపసంహారణ**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు తెలిపారు. ఉప సంహరణ చివరి రోజు బుధవారం ముగ్గురు అభ్యర్థులు విరమించుకోగా 22 మంది మిగిలారని ఆయన తెలిపారు. బుధవారం తమ నామినేషన్ లను ఉపసంహరించుకున్న వారిలో పైడిపల్లి అంజయ్య( స్వతంత్ర అభ్యర్థి), కొత్తూరి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి), బండి శ్రీనివాస్ (స్వతంత్ర అభ్యర్థి) లు ఉన్నారని ఆయన తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించి వారికి ఎన్నికల సంఘం ఇచ్చిన సూచనలు వివరించినట్లు ఆయన తెలిపారు. ఏ విధంగా నడుచుకోవాలి, ఎప్పుడెప్పుడు తాము చేస్తున్న ఖర్చుల వివరాలు ఎలా ఇవ్వాలి అనేది వివరించినట్ల ఆయన తెలిపారు.

## గన్నేరువరం మండల కేంద్రంలో విస్తృతంగా వాహన తనిఖీలు

**సూర్య గన్నేరువరం**



అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కమిషనరేట్ లోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గన్నేరువరం, జంగపల్లి, మైలారం గ్రామాల్లో అనుమానస్పద, సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో బుధవారం నాడు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన స్పెషల్ యాక్షన్ టీమ్ లను రంగంలోకి దింపామన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా వీరి సేవలను వినియోగిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు అవసరమైన అన్నిచోట్ల ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వారిపట్ల చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

## పదవి విరమణ పొందిన హెూంగార్డ్ కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమిషనరేట్ లోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ బి.సమ్మి రెడ్డి, హెచ్ జి.నం. 514 బుధవారంనాడు పదవి విరమణ పొందారు. .కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి కార్యాలయంలో పదవి విరమణ పొందిన సమ్మిరెడ్డి కి పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఐదు వేల రూపాయల చెక్కును అందజేశారు. విధుల పట్ల అంకిత భావంతో దాదాపు 24 సంవత్సరాలు పోలీస్ శాఖకి సేవలందించి ఎటువంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందినందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల ప్రచారం

**సూర్య, వీణవంక**



ప్రతీ నోటా కాంగ్రెస్ మాట వినిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు గెలవడం ఖాయమని వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. వీణవంక మండలం నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రచారం ఎంపీటీసీ జీడి దేవేందర్, గట్టయ్య, సురేష్ కుమార్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అన్నీ వర్గాల ప్రజలకు పెద్దపీట వేసే విదంగా సామాన్య ప్రజానీకానికి, మహిళా లోకానికి, విద్యార్థి యువ లోకానికి వృద్దులకు ప్రాదాన్యతను ఇచ్చి 6 గ్యారంటీలను ప్రవేశ పెట్టిందని ప్రజలందరికీ వివరించారు. తెలంగాణ అభివృద్ధి జరుగాలంటే, తెలంగాణ క్షేమంగా ఉండాలంటే తెచ్చుకున్న తెలంగాణ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ చేతిలో ఉంటేనే తెలంగాణ గౌరవంగా ఉంటుందని అందుకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సౌమ్యుడు, ప్రజా సేవే ధ్యేయంగా మన ముందుకు వస్తున్న వొడితల ప్రణవ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

**- మంత్రి కే. రామారావు**

**సూర్య చందుర్తి**



కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని రాష్ట్ర మంత్రి కే. రామారావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగం గా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బుధవారం జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సంక్రాంతి కి గంగి రెద్దులవాళ్ళు వచ్చినట్టు కాంగ్రెస్ బీజేపీ వాళ్ళు ఓట్ల కోసం వస్తారని ... కాంగ్రెస్ బీజేపీ బిఆర్ఎస్ మధ్య మాత్రమే పోటీ వ్యక్తుల మధ్య పోటీ కాదు అని అన్నారు.తెలంగాణ రాక ముందు 55 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ వాళ్ళు ఎం చేశారు అని అన్నారు.సెస్ వాళ్ళను కరెంట్ కోసం బ్రతిమిలాడముఅని ,కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం పొలాల వద్ద ప్రతి రాత్రి జాగరణ చేశామని అన్నారు.నేను మీ కులపొడినిమూడు సార్లు ఒడి పోయిన అంటూ ఏడుస్తారు నమ్మవద్దు అని అన్నారు. వరి ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ దేశంలో నెంబర్ 1 అని అన్నారు. కేసీఆర్ ను మూడవ సారి ముఖ్యమంత్రి చేయాలి. కేసీఆర్ గొంతు నొక్కడానికి కాంగ్రెస్, బీజేపీ పెద్దలు కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ గొంతు కేసీఆర్ కులం, ప్రాంతం ఫీలింగ్ చూపించవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమం లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడా లక్ష్మి నరసింహ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ పోటీలో ప్రతిభ కనబరిచిన కోరా జాన్సన్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ టౌన్**



నవంబర్ 13 వ తేదీన జరిగిన 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అండర్ 14 ఫుట్బాల్ టోర్నమెంట్ యెటిన్క్లైన్ కాలనీలో నిర్వహించారు. ఈ పోటిలో నగరానికి చెందిన కోరా జాన్సన్ విద్యార్థులు సాయి శరణ్య, శ్రీహిత, శ్రీజ పాల్గొని కరీంనగర్ జిల్లాకు మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో పాల్గొన విద్యార్థులను చైర్మన్ మహిపాల్ రెడ్డి, డెరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గోని శారీరక మానసిక ధృడత్వాన్ని పెంపొందించుకోవాలని తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజుని విద్యార్థుల తల్లిదండ్రులను పాటశాల యజమాన్యం అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆరెస్, బిజెపి నాయకులు

**సూర్య, చొప్పదండి**



మండలంలోని పలువురు బిఆరెస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.దేశాయిపేట గ్రామ ఎంపిటిసి కూకట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ కనుకం జక్కన్న, రాగంపేట మాజీ సర్పంచ్ జేరిపోతుల వెంకటయ్య తో పాటు పలువురు భారాస, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మేడిపల్లి సత్యం వారికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ పాఠశాలలో బాలల దినోత్సవం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వహించి ఉత్సాహంగా పాఠ్యాంశాలను బోధించారు. ఉత్తమంగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఎస్ఎంసి చైర్ పర్సన్ రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**సూర్య వీణవంక**



ఆత్మీయ వేడుకలు సమావేశం వీణవంక మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘన్ముకులలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసిన పూర్వపు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వెంకట రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వి. శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఘన్ముకుల, ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కార్యాలయ ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సీఆర్పీలు, వంట కార్మికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట మైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

**- జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో, ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నా మని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927 ఉండగా వాటిలో సాధారణ పోలింగ్ స్టేషన్లు 676, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 251 గా గుర్తించి అన్ని రకాల పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను, అందులో సహకరించిన 3351 వ్యక్తులను, రౌడీ షీట్ కలిగిన వారిని ముందస్తుగా బైండోవర్ చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల అరవై ఒక్క వేల మూడువందల రూపాయలు నగదును, 24 లక్షల 66 వేల విలువ గల 5230 లీటర్ల మద్యాన్ని స్వాధీనపరచుకొని పలు కేసులు నమోదు చేశామని తెలిపారు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గోల్డ్, ఇతర వస్తువుల మొత్తం విలువ 4,17,36,140 రూపాయల ఉంటుందని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయము తో జిల్లా సరిహద్దుల్లో ఉన్న 9 చెక్ పోస్ట్ ల లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా మొబైల్ చెక్ పోస్టు లను ను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్, నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసా రంగా లైసెన్సు కలిగిన ఆయుధాలు డిపాజిట్ కొరకు నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందని ఇప్పటికే జిల్లా లో ఉన్న మొత్తం 44 ఆయుధాలను సరెండర్ చేయించామన్నారు. అనవసరమైన విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు ఎన్నికల నియమా వళిని ఉల్లంఘించే, ఇతరులను కించపరిచే విధంగా ఉండేటువంటి పోస్టులు పెట్టే వారిపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు



గాను ఐటీ కోర్ టీం సభ్యులతో కూడిన స్పెషల్ టీం ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఏదైనా వాట్సాప్ గ్రూప్లో, ఇతర సోషల్ మీడియా లో పెట్టేటువంటి పోస్టులకు గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించవలసి ఉంటుందని ఎస్పి స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛా యుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అని జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని అర్ప పల్లి, లక్ష్మీదేవి పల్లి, రంగాపేట, నాగునూర్-లచ్చక్కపేట, పోచంపేట, పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 5 వేల పింఛను, వికలాంగులకు 6 వేల పింఛను అందిస్తామన్నారు. ఆడబిడ్డలకు 4 వందలకే సిలిండర్ ఇస్తామన్నారు.. రైతు బంధును 15 వేలు పెంచుతామని, మరో సారి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

## బిజెపి కౌన్సిలర్ బిఆర్ఎస్ లో చేరిక

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ గుర్రం రాము బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ నివాసంలో పార్టీలో బుధవారం చేరగా ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, నాయకులు దావా సురేష్ ,చందా పృథ్వి, ఆనంద్ రావు, ఆరుముల్ల పవన్, క్యాదాసు నాగయ్య, ఒద్ది రామ్మోహన్రావు, తొలిప్రేమ శ్రీనివాస్ ,గిరి, శరత్ రావు,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల వద్ద పటిష్టమైన నిఘా

**చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా పకడ్బందీగా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా సరిహద్దుల్లోని ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 09 అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టు లో సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా 24x7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లా లోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

## అందుబాటులో ఉండి,అభివృద్ధి చేసే ఎమ్మెల్యేని గెలిపించుకుందాం

**- జడ్పీ చైర్పర్సన్ వసంత**

**సూర్యరాయికల్**



ప్రజలందరికీ అందుబాటులో ఉండి,నిరంతరం ప్రజా సేవ కోసం అంకితం అవుతూ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరవేస్తూ, అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మళ్లీ గెలిపించుకుందామని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్ మండల ఇటిక్యాల గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ కి మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ,ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు.ఎమ్మెల్యే సతీమణి రాధిక తో కలిసి, జడ్పి చైర్ పర్సన్ ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిస్తూ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దేనని,అభివృద్ధి చేసే నాయకున్ని,అన్ని రకాల పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించు కోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,జెడ్పీటీసీ అశ్విని జాదవ్, సర్పంచ్ లావణ్యవేణు,మండల పార్టీ అధ్యక్షుడు కొల శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి రెడ్డి,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ ఉత్కం రాధ సాయ గౌడ్, మాజీ సర్పంచ్లు శ్రీనివాస్,నారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్, సాయ గౌడ్,నాయకులు మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,నాయిని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, లత, లక్ష్మి, రఘునాథ్ రవి, వేణు, లక్ష్మణ్, కొండయ్య, చంద్రశేఖర్, లక్ష్మీరాజం, కనకయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్,రుక్మ,యూత్ అధ్యక్షుడు చంద్ర శేఖర్, యువకులు, కార్యకర్తలు, మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కోరుట్ల నియోజకవర్గం లో ఎన్నికల అధికారి రాజేశ్వర్ అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించగా గురువారం విత్డ్రాలు కావడంతో ఐదుగురు తమ నామినేషన్లను విడ్రా చేసుకోవడంతో 15 మంది అభ్యర్థులు పోటీలో నిల్వనున్నట్లు కోరుట్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అరవింద్, బి ఆర్ ఎస్ అభ్యర్థిగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నిశాంత్ కార్తికేయ, లోక్తాంత్రిక్ జనతాదళ్ అభ్యర్థిగా అల్లె పాండురంగ, ఉత్తర రాష్ట్ర తెలంగాణ అభ్యర్థిగా దండు ధనుంజయ్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోదేటి రమేష్, బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా రఘువీర్ కుమార్ దయ్య, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా చిన్నమనేని శ్రీనివాసరావు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా సాయి కృష్ణమూర్తి గువ్వ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఆరే రాజేందర్, మానుక ప్రదీప్, ముత్యం రఘు, ఎండి రషీద్ ఖాన్, వేముల విక్రం రెడ్డి లు బరిలో నిలువనున్నారని ఎన్నికల అధికారి తెలిపారు.



**సూర్య జగిత్యాల**

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారిణి , కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల సందర్భంగా సాధారణ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. బుధవారం రోజున %×ఙూజ% లోని సమావేశ మందిరంలో ఎన్నికల కమీషన్ పరిశీలకులతో కలిసి కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మాడల్ కోడ్ కండక్ట టీం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు టీం లోని అధికారులు వారి విధులను సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల నిఘా ఉండాలని, ఓటర్లను భయభ్రాంతులకు గురి కాకుండా యం.సి.సి. టీం లు పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో టీం లకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్, వివిధ నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, యం.సి.సి. టీం లు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బరిలో 15 మంది అభ్యర్థులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది బరిలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో 21 మంది నామినేషన్ లు వేయగా పరిశీలనలో ఇద్దరి నామినేషన్ లను అధికారులు తిరస్కరించారు. బుధవారం నామినేషన్ల ఉపసంహారణలో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహారించుకోగా మిగిలిన 15 మంది పోటీలో ఉన్నారు. వీరిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి 10 మంది జాతీయ, స్థానిక రాజకీయ పార్టీల కు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు.

## సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివ గాయత్రి వృద్ధ ఆశ్రమంలో సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు బోధుకని కృష్ణ, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, కే రవీందర్, కే శ్యాం, కృష్ణ అభిమానులు పాల్గొన్నారు

## గడప గడపకు బీఆర్ఎస్

**సూర్యకోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని 10,25 వార్డులలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కల్వకుంట్ల సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి రావు,మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ లు బుధవారం ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం బలిజ పద్మ రాజారెడ్డి, ఆడెపు కమల, యాటం పద్మ,కో- ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ భరోసా

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవు - తెలంగాణ కోసం కొట్లాడినోన్ని.. మరో మారు ఆశీర్వదించండి**

**- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**



**సూర్య-గోదావరిఖని:** బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న భరోసా తెలంగాణలోని ప్రతి పేదవాడి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేనిపోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ వారు వస్తున్నారని హెచ్చరించారు. చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంతోపాటు రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా నిలిపిన కేసిఆర్ బీఆర్ఎస్ పార్టీకి అండగా ప్రజలు ఉండాలని కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు అనుభవించారని, తప్పిపోయి.. పొరపాటున మల్ల కాంగ్రెస్ కు గనుక ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకోవడమేనని చందర్ హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల కుళ్ళు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తనను నమ్మి గెలిపించుకున్న రామగుండం ప్రజల ఆరోగ్యం కోసం జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని వివరించారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని.. అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళ సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్ లో శిక్షణ అందించామన్నారు. సిఎం కేసీఆర్ గారి ఋణం తీర్చుకోవాలని ముచ్చటగా మూడవ సారి కేసీఆర్ ను సిఎం చేయాలని, తెలంగాణ కోసం కొట్లాడినోన్ని.. మరో మారు ప్రజలు తనను ఆశీర్వదించాలని చందర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, స్థానిక నాయకుల జక్కుల తిరుపతి, మేకల సమ్మయ్య యాదవ్, సింహచలం రత్నాకర్, ముప్పిడి సత్యప్రసాద్, మెహిద్ సన్ని, మేకల అబ్బాస్, ఇరుగురాళ్ల శ్రావన్, స్వప్న పాల్గొన్నారు.

## ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయండి



**సూర్య, సెంటినరీ కాలనీ** ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను కాంట్రాక్టు కార్మికులు నిలదీయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ లోని నర్సరీ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన నర్సరీ కార్మికుల బతుకు మారలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణి పరిశ్రమ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ ఈ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి నర్సరీ కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనాలతో రోజుకు 250 రూపాయలు మాత్రమే పొందుతున్నారన్నారు. ఈ కార్మికులకు ఎలాంటి హక్కులు సౌకర్యాలు లేవని అన్నారు. ఇదే సింగరేణి లో మిగతా విభాగాల్లో కూడా తక్కువ వేతనాలతో పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కూడా ఓట్ల కోసం వస్తున్న నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.రజిత, రేణుక, వసంత, లలిత, బంజారా లక్ష్మి, జయ, పద్మ, జి.లక్ష్మి, కోమల, రేణుక, రాణి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం



**సూర్య-పెద్దపల్లి టౌన్** జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం సమావేశం పెద్దపల్లి లో ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఈ నెల డిసెంబర్ నుండి నిర్వహించు పలు సేవకార్యక్రమాలు, స్వాతంత్ర్య సమరయోధుల జన్మదినాలు, ఫ్రీడం ఫైటర్స్ భవనం కోసం స్థలం కేటాయింపు, పెద్దపల్లి లోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్టపై ఈ ప్రాంత సమరయోధులు మరియు ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు, సంఘం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి కోల వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు సాధుల ఉదయ్ కుమార్, మద్దిరాల గోపి,కోశాధికారి ఎనగందుల శ్రీనివాస్, సంఘం సలహాదారులు ఎరబెల్లి ఆనందరావు, తానిపర్తి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వాహనాలను అదుపు చేయాలని ఎన్నికల అధికారులకు ఇనుముల సతీష్ ఫిర్యాదు




**సూర్య మంథని** మంథని నియోజకవర్గ పరిధిలో సంచరిస్తున్న గుర్తు తెలియని అక్రమ వాహనాలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. హనుమ నాయక్కు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఫిర్యాదు చేశారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా, గౌరవ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ అద్దాలతో పలు వాహనాలు తిరుగుతున్నాయని పేర్కొన్నారు.

## తనిఖీలలో జప్తు చేయబడిన నగదు విడుదల

**- జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 11 ఎన్నికల కోడ్ ఉల్లంఘున కేసులు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 51 లక్షల 16 వేల 860 రూపాయల్లో, కోటి 9 లక్షల 16 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు కోటి 51 లక్షల 16 వేల 860 రూపాయలు నగదు జప్తు చేసి , సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి , కోటి 9 లక్షల 16 వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 42 లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇప్పటివరకు 11 కేసులు నమోదు చేసి ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 137 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1339 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరికలు



**సూర్య-పెద్దపల్లి టౌన్** పెద్దపల్లి మున్సిపల్ 26వ వార్డు కౌన్సిలర్ సుద్ధమల్ల అమ్రేష్, 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు, 9వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము సరస్వతి సుధాకర్, 3వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య సహా సుమారు 500 మంది మహిళలు టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తండ్రి ఆస్థిలో వాటా ఇప్పించాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య జూలపల్లి** తండ్రి ఆస్థిలో వాటా ఇప్పించాలని కోరుతూ పెద్దాపూర్ గ్రామానికి చెందిన గిరుమల్ల లక్ష్మీ జిల్లా కలెక్టర్ కు బుధవారం ఫిర్యాదు చేశారు. పెద్దాపూర్ గ్రామంలో మా తండ్రి ఇస్కిల్ల బొందయ్య పేరున ఇల్లు కలదని గత రెండు సంవత్సరాల క్రితం మరణించగా మా తల్లి ఇస్కిల్ల నర్సమ్మ 83 వయసుతో ఆచేతన స్థితిలో మతిస్థిమితం సరిగా లేని పరిస్థితిలో ఉండగా ఆమె పేరున ఇల్లు ఉన్నట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి మా చెల్లెలు గిరుమల్ల లత కు దాన పట్టా అయ్యేటట్లు సహకరించిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త పై చర్యలు చేపట్టి నాకు రావలసిన వాటా ఇప్పించాలని లక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. పై విషయం పై పంచాయతీ కార్యదర్శి పున్నమయ్యను వివరణ కోరగా గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ధ్రువీకరణ పత్రం అందించామని, ధ్రువీకరణ పత్రం కొరకు సర్పంచి భర్త సహకరించలేదని రికార్డ్ ప్రకారమే ఇచ్చినట్లు తెలిపారు.




## గడువు లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ చేయాలనీ, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకోని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం దించుకోవాలని, నాణ్యత పేరుతో ఎటువంటి కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ మిల్లర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

**- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**సూర్య మంథని రూరల్** మంథని మండలంలోని ఖాన్ సాయి పేట, బట్టుపల్లి, అడవిసోమాన్ పల్లి,నాగేపల్లి, స్వర్ణపల్లి, వెంకటపూర్, మల్లారం, ఆరెందా గ్రామాలలో బుధవారం ఎన్నికలలో ప్రచారంలో భాగంగా మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాను వదిలిపెట్టి 15 సంవత్సరాలుగా నేను మంథని ప్రాంత ప్రజల కోసం సేవ చేస్తున్నన్నారు. మంథని ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుతానని బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపియాలని సునీల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు,మహిళ నాయకురాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీల్లోకి యువత

**సూర్య మంథని రూరల్**



మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి యువత బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. ఈనెల 7న కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ కావడంతో యువత బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి యువత ముందుకు వస్తున్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న పుట్ట మధు సేవలను గుర్తించి యువత ముందుకు వస్తున్నారు మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నరిగే శివకుమార్ వారితో పాటు 20 మంది భిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి భీఆర్ ఎస్ పార్టీ లోకి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్ రొడ్డ శ్రీనివాస్ తదితరులున్నారు

# సాలు గంగుల.... సెలవు గంగుల... బై బై గంగుల

## - రెండో స్థానం కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ

## - కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని రాంనగర్ లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. "ఈ ఎన్నికల్లో గంగుల కమలాకర్ లక్ష సెల్ ఫోన్లను, ఓటుకు రూ.10 వేలను నమ్ముకున్నడు.. నేను ధర్మాన్ని, కరీంనగర్ ప్రజలను నమ్ముకున్న. ప్రజలే అంతిమ నిర్ణేతలు. తగిన తీర్పు ఇవ్వబోతున్నారు"అని చెప్పారు. ఓట్ల కోసం, సీట్ల కోం పేర్లు, కులగోత్రాలు మార్చుకునే నీచమైన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్సేనని విమర్శించారు. "రాహుల్ గాంధీ అసలు రౌల్ విన్సీ... రాజకీయాల్లోకి వచ్చి రాహుల్ గాంధీగా మారారు. కల్వకుంట్ల అజయ్ రావు... కల్వకుంట్ల తారక రామారావుగా మారారు. ఇప్పుడు కరీంనగర్ లో గంగుల కమలాకర్ ఎంఐఎం ఓట్ల కోసం దారుస్సలాంపోయి టోపీ పెట్టుకుని కరీంనగర్ కమ్రుద్దీన్ గా మారారు అని అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి ఏం చేశానో? ఎన్ని కేంద్ర నిధులు తెచ్చానో బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరితే ముఖం చాటేసినోళ్లు బీఆర్ఎస్ నేతలు... ఇప్పుడు చెబుతున్నా.. కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులన్నీ కేంద్రానివే. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.150 కోట్ల నిధులు నేను తీసుకొస్తే... తానే చేసినట్లు కొబ్బరికాయ కొట్టి ఫోజులిచ్చిన మోసగాడు గంగుల కమలాకర్ అని అన్నారు.ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మత గురువులను నమ్ముకుంది. బీఆర్ఎస్ పార్టీ ఎంఐఎం పార్టీని పట్టుకుంది. వాళ్ల మత గురువులు వచ్చి గల్లీ గల్లీ ప్రచారం చేస్తున్నరు. రెండు పార్టీలు సిగ్గు లేకుండా 12 శాతం ఓట్ల కోసం పనిచేస్తన్నయ్. హిందూ మతపెద్దలు, సాధు, సంతువులు, అర్చక సమాజం ఆలోచించాలి. మీరు కూడా బయటకు రండి. హిందూ సమాజ సంఘటిత శక్తిని ఏకం చేయండి. లేనిపక్షంలో రెండు పార్టీలు హిందూ సమాజాన్ని చులకనగా చూసే ప్రమాదం ఉంది. బోట్టు పెట్టుకుని, కంకణం కట్టుకునే పరిస్థితి కూడా ఉండదని అన్నారు.

# కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలా

## - సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ భవిత భద్రం

## - బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్

**1 3 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో ఉంటే ఎంత భద్రంగా, ఉంటుందో అలాగే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో ఉంటేనే మన భవిష్యత్ బాగుంటుందని బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.బుధవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా 6, 7,30 డివిజన్పరిధి లోని యజ్ఞవారహస్వామి టెంపుల్,మారుతి నగర్ చౌరస్తా,హౌసింగ్ బోర్డ్ కాలనీలలో బిఆర్ ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పుడు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం ఇంతకు రెట్టింపుతో అమలు కావాలంటే కేసీఆర్ గెలవాలి. కేసీఆర్ గెలవాలంటే కారు గుర్తు మీద ఓటు వేయాలని సూచించారు. మూడోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ ఆరోగ్య బీమా, సౌభాగ్యలక్ష్మి పేరుతో అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని చెప్పారు.కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ధరణి, రైతుబంధు ఎత్తేస్తాం.. అంటున్నారు..24 గంటల కరెంట్‌కు బదులు 3 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ మూడు ఎత్తేస్తే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ భవిత భద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ కార్పొరేటర్లు కోలమాలతి –సంపత్ రెడ్డి, నేతి కుంట యాదయ్య,ఆకుల పద్మ ప్రకాష్ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ నేతికుంట హరీష్ నాయకులు గోలి రవి, సాయి క్రిష్ణ,తదితరులు ఉన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



1000 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి చేశామని జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణం లోని హనుమాన్ వాడ లో 14,15,16 వార్డుల ప్రజలతో కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కార్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వ దించాలి అని విజ్ఞప్తి చేశారు. మరోసారి గెలిస్తే జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు తో పట్టణం లో కనబడే డ్రైనేజీ లేకుండా చేస్తా అన్నారు. మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం 5 కోట్లు నిదులు మంజూరు, శంకుల పల్లి జగిత్యాల లో చేర్చి అభివృద్ధి,మొదటి ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఓపెన్ జిమ్, రన్నింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. జగిత్యాల పట్టణం లో అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కసారి గెలిచి,రెండు ఎండ్లు కరోనా లో పోయినా అభివృద్ధి మాత్రం ఆగలేదు అన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాల కే తలమానికం అని పేర్కొన్నారు. ఇంకా ఇండ్లు రానివారికి సైతం ఇండ్లు అందజేస్తామని, కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్,ఆసరా పెన్షన్,రైతు బందు,రైతు భీమ,ఆరోగ్య లక్ష్మి, ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరొక్క సారి అవకాశం ఇవ్వాలని, పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని,ప్రతిపక్ష జీవన్ రెడ్డికి ప్రశ్నించడానికి ఇంకా రెండు సంవత్సరాలు సమయం ఉందని,ప్రజలు ఆలోచన చేయాలి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 5 లక్షల భీమా చేస్తామని,కౌలు రైతులకు, గల్ఫ్ కార్మికులకు ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు.

# ముదిరాజుల మద్దతు బిఆర్ఎస్ కే

**సూర్య, హుజురాబాద్:**

ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేసిన సీఎం కేసిఆర్ కు ముదిరాజుల పూర్తి మద్దతు ఉంటుందని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య అన్నారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ ఉద్యమ కాలం నుండి ముదిరాజులు కేసిఆర్ కు వెన్నంటే ఉన్నారని అన్నారు. స్వార్థం తో ఇంత కాలం ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకొని అధికారంలో ఉన్నపుడు ముదిరాజ్ ల అభివృద్ధి ని పట్టించుకోకుండా అక్రమ ఆస్తులు కూడబెట్టుకొని వాటిని కాపాడుకోవడానికి కేసుల నుండి తప్పించుకోవడానికి బిజెపి పార్టీలో చేరిన ఈటల రాజేందర్ ను సబ్బండ వర్గాలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కోళ్ల ఫారాలు నడుపుకొనే ఈటల రాజేందర్ కు కోళ్లయిన మనుషులైన ఒకటేనని, గుడ్లు పెట్టడం మానేసిన కోళ్లను కసాయి కొట్లకు అమ్మినట్లు అవసరం తీరాక మనుషులను కూడా నిర్దాక్షిణ్యంగా ముంచుతాడాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ముద్రబోయిన శంకర్, గంట మధుకర్, భూమ్ రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణ మూర్తి, కోనేటి రమేష్, పోచంపల్లి సదయ్య, రైతు బంధు సమన్వయ సభ్యులు సుంకేనపల్లి శ్రీనివాస్, తునికి నరేష్, సబ్బని రమేష్, పెరుమల్ల సదానందం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి

## - మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి

**సూర్య, చొప్పదండి**



తెలంగాణలో వ్యవసాయం పై అవగాహన లేని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు 10 హెచ్పీ మోటర్ కు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని చెప్పటం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగానికి 2 హెచ్ పి, 3 హెచ్పి మోటార్లతోనే వ్యవసాయం కొనసాగిస్తున్నారని ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియనట్లు ఉందన్నారు. 10 టెన్ హెచ్పి మోటార్ కు సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది దానిని పెట్టుకునే సామర్థ్యం రైతులకు ఉండదనే విషయం తెలియకపోవడం విచారకరం అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అందించారని, కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రపంచ దేశాలే హర్షిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలు కేసీఆర్ ఆదరణ చూసి జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో కేసీఆర్ పథకాలని కాపీ కొట్టడం ఎంత దుర్మార్గము ప్రజలకు అర్థమైందన్నారు. చొప్పదండిలో సుంకె శంకర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని నియోజకవర్గంలో గడపగడపకు కేసిఆర్ పథకాలను అందించడంలో రవిశంకర్ పాత్ర అమోఘమైందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్, డైరెక్టర్లు ఏనుగు స్వామి రెడ్డి, మండల యువత అధ్యక్షులు డైరెక్టర్ మారం యువరాజు యాదవ్, భైరగోని ఆనంద్, వడ్లూరి భూమయ్య, దీటి మధు, ఇసుకమల్ల మధు, శ్రీనివాస్, రాజ లింగయ్య, కాశీనాథం, వెంకటేశం, పావురం మహేష్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక,

**సూర్య,కరీంనగర్ రూరల్**



ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కొత్త పెల్లి ఆల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు తప్పనిసరియని అందులో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా పొందవచ్చని తెలిపారు, ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించి నటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సహస్ర, 8వ తరగతి యస్. నిషితాల్, 8వ తరగతి బాలికల అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం జరిగిందన్నారు అండర్ 14 బాలుర విభాగంలో కె. రెడ్డి, 7వ తరగతి, పి. శ్రీయాన్ష్, 8వ తరగతి డి.శ్రేయస్ రాజ్, 8వ తరగతి అసమాన ప్రతిభను కనబర్చి త్వరలో మహబూబ్నగర్ జిల్లాలోని గద్వాల్లో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి. పోటీలకు ఎంపికవడం హర్షించదగ్గ విషయమని విజేతలకు పుష్ప గుచ్చాలతో పాటు అర్హత పత్రాలను ప్రధానం చేసి జాతీయ స్థాయికి సైతం ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓఎల్ఎల్ స్కిల్ టైటాన్ గ్రాండ్ ఫైనల్ గోల్డెన్ టికెట్ గెలుచుకున్న పారమిత విద్యార్థిని.

**సూర్య,కరీంనగర్ రూరల్**




స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలో ఆమె చేసిన కృషికి ఓఎల్ఎల్ స్కిల్ టైటాన్ గ్రాండ్ ఫైనల్ గోల్డెన్ టికెట్ గెలుచుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు,రితేష్ మెహతా మాట్లాడుతూ శుభశ్రీ తన గైడ్ టీచర్ శ్రీ.లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టిఫంక్షనల్, తక్కువ ధర పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసిందన్నారు. శుభ శ్రీ రూపొందించిన యంత్రం నూర్పిడి ధాన్యాన్ని వేరు చేయడం, గడ్డిని కత్తిరించడం, వినోవింగ్ బ్యాగ్ కుట్టడం వంటి నాలుగు వేర్వేరు కార్యకలాపాలతో సమర్థవంతంగా పని చేస్తుందని తెలిపారు, ఒకే ప్రక్రియలో మేతగా ఉపయోగించబడుతుంది. శుభ శ్రీ తయారుచేసిన మోడల్ సౌర శక్తితో పనిచేస్తుందని. తద్వారా అధిక విద్యుత్ వినియోగం మరియు భారీ వ్యయం, యూనిట్ పనితీరు వంటి అంశాలను తొలగిస్తుందన్నారు గ్రాండ్ ఫినాలేలో పాల్గొనేందుకు ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ టిక్కెట్‌ను గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి దేశం మొత్తం నుండి 8 మంది ఎంపికవగా తెలంగాణ నుండి శుభ శ్రీ ఒక్కతే ఎంపికయ్యిందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం కూతురు తాపత్రయం

**సూర్య, హుజురాబాద్**



పిల్లలు గొప్పవారు కావాలని తాపత్రయ పడటం సహజం. తండ్రి కలలను నిజం చేయడానికి అతడు ఎమ్మెల్యేగా విజయం సాధించాలని గుర్తించిన ఆ కూతురు తండ్రి చేస్తున్న ఎన్నికల ప్రచారంలో తాను పాలుపంచుకొని కష్టపడుతున్న దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. హుజురాబాద్ శాసనసభ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ పడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కూతురు పాడి శ్రీనిక రెడ్డి సైతం తండ్రితో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా సభల్లో ప్రసంగిస్తున్నది. మా డాడీని ఎమ్మెల్యేగా ఈసారి గెలిపించండి ఆయన హుజురాబాద్ అభివృద్ధి కోసం నేను చిన్నప్పటినుండి తిరుగుతున్నారు.... ఎప్పుడో ఒకసారి కుటుంబంతో గడిపేవాడు... ఎందుకు డాడీ మా దగ్గరికి రావడం లేదంటే హుజురాబాద్ అభివృద్ధి చేయాలని అంటారని, ఇతరులను ఏడుసార్లు గెలిపించారు



మా డాడీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి, సీఎం కేసీఆర్ దగ్గర నుండి నిధులు తెచ్చి హుజురాబాద్ ను హైదరాబాద్ లాగా అభివృద్ధి చేస్తారని అంటుంది. ఆ చిన్నారి చిచ్చర పిడుగుల మాట్లాడుతున్న సమయంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఆసక్తిగా వింటున్నారు. ఇంత చిన్న వయసులో అమ్మాయి పట్టుదల చూసి మురిసిపోతున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గోసపడదామా - బీఆర్ఎస్ ఓటేసి అభివృద్ధి చెందుదామా

**- తేల్చుకోవాల్సింది తెలంగాణ ప్రజలు - ఎన్నికలు రాగానే ఆగం కావొద్దు - మంత్రి కేటీ రామారావు**

**- రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ గెలిపించాలని విజ్ఞప్తి**

**సూర్య రుద్రంగి 01**

ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మళ్ళీ గోసపడదామా బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణను అభివృద్ధి చేసుకుందామా తెలంగాణ ప్రజలు తేల్చుకోవాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమాతో కలిసి నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావు గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 65 ఏళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎన్నికలు రాగానే తెలంగాణ ప్రజలపై ఎక్కడలేని ప్రేమ చూపిస్తుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రైతులను, ప్రజలను ఎన్నో గోసాలు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు ఢిల్లీ గులాంలకు మధ్య జరుగుతున్న ఎన్నికన్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల రాగానే నేను సొంత ఉరోడిని నేను మీ బంధువును అంటూ వస్తున్నాడు తస్మాత్ జాగ్రత్త ఊరోడే అని ఓటేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని గుర్తుంచుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 65 ఏళ్లలో ఏ పార్టీ చేయని అభివృద్ధి 9 సంవత్సరాలు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందు కనిపిస్తుందన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం తెలంగాణ రాష్ట్రానికి ఎంతైనా ఉందన్నారు. చల్మెడ లక్ష్మీ నరసింహారావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో తాను అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు. అనంతరం లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందని, ఈ ఆదరణ, అభిమానం చూస్తే



తప్పకుండా విజయం సాధిస్తామనే నమ్మకం కలుగుతుందని అన్నారు. రుద్రంగి మండలానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ తొమ్మిదన్నరేళ్లలో రూ. 107 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టామని, రాబోయే రోజుల్లోనూ మిగతా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, 30పడకల ఆసుపత్రి ఏర్పాటు వంటి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జెడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, ఎంపీటీసీ సభ్యురాలు మంచె లావణ్య-రాజేశం మండల రైతు బంధు కన్వీనర్ కే సి రెడ్డి నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ డి.సుధాకర్.**

**సూర్య. ఇల్లంతకుంట**



ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.సుధాకర్ తెలిపారు. బుధవారం మండలంలోని అనంతారం, పెద్ద లింగపుర్, దాచారం, సిరికొండ, అనంతగిరి గ్రామాల్లో కేంద్ర బలగాలచే కవాతు చేపట్టిన ఆనంతరం మండల కేంద్రంలోని మజీద్ చౌక్, వివేకానంద చౌక్ వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు. తొలుత కవాత్ లో భాగంగా దాచారంలో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగవలసిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు తన యొక్క ఓటును స్వేచ్ఛగా వినియోగించేలా చూడాలని, ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన, అమాయక ప్రజలను బెదిరించిన చట్టం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటు ను వినియోగించుకునేందుకు, ప్రశాంత వాతావరణ%శీ% లో ఎన్నికలు జరిగేలా, ప్రతి పౌరుడిలో ధైర్యం నింపేందుకు ఎన్నికల కమిషన్ కృషి చేస్తుందని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉందని, ఇతరుల ఎన్నికల ప్రచారాన్ని గాని కార్యక్రమాలను గాని ఎవరైనా ఆటంకపరిచినా, అడ్డగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు, మధు, లక్ష్మినారాయణ, బాపు చందర్, క్రాంతి లు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రజల్లోకి

**02 సూర్య బోయిన్ పల్లి**



గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో విలాసాగర్ మానువాడ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో లాగల దేవయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాత గూడూరులో బిఆర్ఎస్ గడపగడప ప్రచారం



**సూర్య ఎండపల్లి**

మండలంలోని పాత గూడూ రు గ్రామంలో కొంగల చంద్రారెడ్డి, బోయిని మధు ఆధ్వర్యంలో బుధవారం గడు గడప ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కొప్పుల ఈశ్వర్ చేసినఅభివృద్ధిసంక్షేమ పథకాలు వివరిస్తూ గడపగడప ప్రచారం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం మండలంలోని పాత గూడూరు గ్రామంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం యొక్క సంక్షేమం అభివృద్ధిపై పాత గూడూరులో వివరించారు. నియోజవర్గంలోని దళిత కుటుంబాల అందరికీ దళిత బందు ఇస్తానని ప్రకటించిన కేసీఆర్ కు కొప్పుల ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చి లింగయ్య గౌరి చిరంజీవి ముంజంమొగిలి సంతోష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ పర్వం

**- సిరిసిల్ల బరిలో కొనసాగుతున్న 21 మంది, వేములవాడ బరిలో 16 మంది అభ్యర్థులు.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ పర్వం బుధవారంతో ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణానంతరం సిరిసిల్ల బరిలో 21 మంది, వేములవాడ బరిలో 16 మంది అభ్యర్థులు పోటీలో కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. సిరిసిల్ల అసెంబ్లీ స్థానానికి మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇద్దరు తమ నామినేషన్లను చివరి రోజైన బుధవారం ఉపసంహరించుకున్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గానికి 20 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా బుధవారం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సిరిసిల్లలో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన కటకం మృత్యుం జయం, పల్లికొండ నరసయ్యలు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, వేముల వాడలో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ఆది వనజ, తుల ఉమ,ఎర్ర మహేష్,ఎండి నజీర్లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.




## మంత్రి కేటీఆర్ కాన్వాయ్ తనిఖీ

**సూర్య రుద్రంగి**



ఎన్నికల నియమావలిలో భాగంగా జగిత్యాల రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు అయిన రుద్రంగి లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బుధవారం మంత్రి కేటీఆర్ కాన్వాయిని చెక్ పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు మద్దతుగా కథలాపూర్ లో ప్రచార నిర్వహించి రుద్రంగి ప్రచారానికి వస్తుండగా చెక్ పోస్ట్ వద్ద కాన్వాయ్ ఆపి సిబ్బంది తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా మంత్రి కేటీఆర్ వాహనం దిగి సిబ్బందికి సహకరించారు.

## బీజేపీ నుండి భిఅర్ఎస్ పార్టీలోకి చేరికలు

**సూర్య బోయిన్ పల్లి**



మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ యువ నాయకుడు వేసి రెడ్డి రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది యువకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజల్లో ఆదరణ లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై ప్రజలకు నమ్మకం లేక బిఆర్ఎస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకే రవిశంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల యూత్ అధ్యక్షుడు కట్ట గోవర్ధన్ గౌడ్, బీ ఆర్ ఎస్ నాయకులు రామిడి రాజు తదతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రఎన్నికల అధికారి ఆకస్మిక సందర్శన.

**సూర్య బోయిన్ పల్లి**



బోయిన్ పల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీల కులు డాక్టర్ సి.ఆర్ ప్రసన్న బుధవారం ఆకస్మికంగా పరిశీలిం చారు. పోలీస్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు, గతంలో జరిగిన ఎన్నికల సరళి బూత్ లెవెల్ ఆఫీసర్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఓటు వేయడానికి వచ్చేవరకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఎం ఈ ఓ శ్రీనివాస్ దీక్షితులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

**సూర్య బోయిన్ పల్లి**



బోయినపల్లి గ్రామ పద్మశాలి సంఘం లో బుధవారం బిఆర్ఎస్ నాయకులు పద్మశాలి సంఘ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తిరపాక కొండయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గత ప్రభుత్వాల హయాంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సంఖ్య రవిశంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్ సీనియర్ నాయకులు బీమానాతుని రమేష్, మంద వెంకటేష్, దూస మధు, నాయకులు పద్మశాలి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**సూర్య బోయిన్ పల్లి**



మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన ముచ్చ మధుకర్ రెడ్డి కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా బుధవారం స్తంభంపల్లి ట్రాక్టర్ అసోసియేషన్ తరపున 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీరవెల్లి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు అక్కెనపల్లి శేఖర్ కోశాధికారి అల్లు రవీందర్ రెడ్డి నాయకులు చింతలకోట శ్రీనివాస్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ని గెలిపిస్తే రైతులకు రోజు జాగారాలే

## - కోనరావుపేటలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

**సూర్య,కోనరావుపేట**

కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు రోజు జాగారాలేనని,ప్రజలందరూ కష్టాల పాలవుతారని మంత్రి కేటీఆర్ అన్నారు.బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రజలు మళ్లీ కన్నీళ్ళ పాలవుతారని కరెంటు కోతలతో ఇబ్బందుల పాలు కాక తప్పదన్నారు.తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ ను గెలిపించుకుంటే మళ్లీ అభివృద్ధి దిశలో పయనిస్తామన్నారు.ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే



అభివృద్ధి కొనసాగుతుందని ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గత 60 ఏళ్ల పాలనలో లాగా మళ్లీ వలసలతో దుబాయ్,మస్కట్ పోక తప్పదన్నారు. ఇలా ఇతర పార్టీలు నాయకులు చెప్పే కల్లిబోల్లి కబుర్లను నమ్మి మోసపోవద్దన్నారు తాత్కాలికంగా వచ్చే నాయకులను తరిమి తరిమి కొట్టాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కోరారు. మహిళలకు పెన్షన్ పెంపుతో పాటు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, మహిళలకు గృహలక్ష్మి పథకం కింద నెలకు 3000 రూపాయలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని దీనిని కావలసినవారు టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. గోదావరి జలాలతో కోనరావుపేట రైతుల కాల్లు కడుగుతున్నామని ఎక్కడ చూసినా పంట పొలాలే దర్శనమిస్తున్నాయని,ఒకప్పుడు బీడు భూములన్ని నేడు పంట పొలాలుగా మారి రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఇలా 29 రాష్ట్రాలకుబియ్యాన్ని ఇచ్చే రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనన్నారు.60 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతుల గురించి ఆలోచించిన సీఎం ఉన్నాడా అని అన్నారు.రైతులకు రైతు బందును ప్రవేశపెట్టిన



ఘనత సీఎం కేసీఆర్ దే నని అన్నారు.కారు గుర్తుకు ఓటేసీ చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈసందర్భంగా బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఒగ్గు ప్రభాకర్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు,మాజీ జడ్పీ చైర్ పర్సన్ జడ్పి చైర్పర్సన్ తుల ఉమ, న్యాలకొండ అరుణ,ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్,మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య,మార్కుఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగుల, వృద్దుల కొరకు ఇంటి నుండే ఓటింగ్ సదుపాయం

**జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**

ఈ నెల 30 న పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుహక్కును వినియోగించుకొలేని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్దుల కొరకు భారత ఎన్నికల సంఘం ఇంటి నుండే ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుదవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో దివ్యాంగులు మరియు వయోవృద్దులకు పోలింగ్ రోజున, పోలింగ్ కేంద్రంలో కల్పించవలసిన వసతులపై జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి బిఎల్ఓలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు, వయో వృద్దులు ఎన్నికలలో సకలాంగులతో సమానంగా పాల్గోని



వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించిందని పేర్కోన్నారు. 80 సంవత్సరాలు పై బడిన వయోవృద్దులకు, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న వారి కొరకు ఇంటివద్ద నుండే తమ ఓటుహక్కును వినియోగించుకునేలా హెూం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరిగిందని, బిఎల్ఓ ల ద్వారా 12డి ఫారం లను నోడల్ అధికారులు నియోజక వర్గం వారిగా స్వీకరించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. ఇతర వృద్దులు, వికలాంగుల ఓటింగ్ కొరకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటింగ్ లో వికలాంగులు , వయోవృద్దులు పాల్గోని అందరికి ఆదర్శంగా నిలిచి ఓటింగ్ శాతం పెంచడంలో మీ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.దివ్యాంగులకు పోలింగ్ రోజు సదరం సర్టిఫికెట్ అడగకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, సినియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు సముద్రాల జనార్ధన్ రావు, పెన్షన్ సంఘం అధ్యక్షులు మెసం అంజయ్య, రెడ్ క్రాస్ సోసైటి బాద్యులు కేశవ రెడ్డి, తెలంగాణ పిడబ్ల్యుడి అధ్యక్షులు రాజిరెడ్డి, బిఎల్ఓలు, వృద్దులు, వికలాంగులు పాల్గోన్నారు.

# దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి

## - మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా - బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్:**

అక్క చెల్లెల్లారా, అన్నదమ్ముల్లారా, అవ్వ తాత మీకు దండం పెట్టి కడుపులో తలపెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి ఇరవై ఏళు ్లగా చేయని అభివృద్ధి 5సంవత్సరాల్లో చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు మన పరిస్థితి ఎలా ఉండేదని ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రూ 19 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతులకు వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందించి రైతుబిడ్డగా పేరుగాంచాడనీ అన్నారు.



గత 20 సంవత్సరాలుగా ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలుగా ఒక్కసారి కూడా నియోజవర్గానికి రాకపోవడం తట్టేడు మట్టి పోయకపోవడం బాధాకరమన్నారు.మీరు అవునన్నా కాదన్నా కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన ముఖ్యమంత్రి అయితే ఇక్కడ వేరే వారు గెలిస్తే మనకు ఏమైనా లాభం ఉంటుందా మీరే ఆలోచన చేయాలని అన్నారు. మడిపల్లి గ్రామంలో నాకు మెజారిటీ ఓట్లు వేసి గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వండి...

**కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి**

గత 15 సంవత్సరాలుగా మేము ప్రజాసేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని, ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని మాకు కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, మడిపల్లి గ్రామ సర్పంచ్ పరుశరాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులుశ్రీనివాస్ గౌడ్, ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, లింగారావు, కుమార స్వామి, నాగరాజు, తిరుపతిరెడ్డి, సాంబశి వరెడ్డి, గౌడ సంఘం నాయకులు రమేష్, చిరంజీవి, మొగిలి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**సూర్య జగిత్యాల**





జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట పెద్దపులి వాగు వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ధర్మపురి మండలం రాజారం నుండి కరీంనగర్ వెళ్తున్న కారు అదుపు తప్పు చెట్టును బలంగా డీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న రాజారాం భాస్కర్ (35), జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి మహేష్ (25 ) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

## - అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా దాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసినపుడు చాలా కేంద్రాల్లో ఎటువంటి ఏర్పాట్లు చేయలేదని , ప్రతి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు కావలసిన మౌళిక సదుపాయాలు షెడ్, త్రాగు నీరు వంటి సదుపాయాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 17 శాతం లోపు తేమ, నాణ్యతా ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కొనుగోలు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారిపై దాడి కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష, జరిమాన.

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పోలీస్ అధికారిపై దాడి చేసిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం రోజున తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలీసుల కథనం మేరకు 2013 వ సంవత్సరం జులై 28న సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ లో తబ్లిక్ జమాత్, సున్ని జమాత్ కి చెందిన ముస్లిం కులస్తులు రెండు గ్రూపులుగా విడిపోయి కొట్లాడుతున్నారని సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కి సమాచారం అందింది. అప్పటి సిరిసిల్ల సి .ఐ నాగేంద్రచారి తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గొడవను ఆపే ప్రయత్నం చేస్తుండగా సిరిసిల్లకి చెందిన మహమ్మద్ తాజ్ అనే వ్యక్తి సిఐ పైకి రాయి విసిరగా చేతికి గాయమైంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి మహమ్మద్ తాజ్ ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు. ప్రాసిక్యూషన్ తరపున పి.పి. చెలుమల సందీప్ వాదించగా, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ తొమ్మిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధించనట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది విధులకు ఆటంఖం కలిగించినా,చట్టాన్ని చేతిలోకి తీసుకొని పోలీస్ అధికారులు,సిబ్బంది పై దురుసుగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.